బకాయిలు పడకుండా చూడాలి

కరంజిలో వీవోఏలతో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ సతీశ్ దేశ్‌పాండే

జైనథ్, మే 27 : మహిళా సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలు బకాయిలు పడకుండా ఐకేపీ సిబ్బంది చూడాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరంజి శాఖ మేనేజర్ సతీష్ దేశ్‌పాండే తెలిపారు. సోమవారం కరంజి క్లస్టర్ పరిధిలోని వీవోఏలతో సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాసంఘాలు తీసుకున్న రుణాలను తిరిగి నెల నెల చెల్లించాలన్నారు. తీసుకున్న రుణాలు 12 నెలలు గడిచిన తర్వాత తిరిగి కొత్త రుణాలను మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో ఏపీఎం భగవాండ్లు, సీసీ గంగారాం, వీవోఏలు గణేష్, రఫి, ప్రకాష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరానికి కృషి

ఎదులాపురం, మే 27 : పట్టణంలోని వార్డుల్లో సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. నీటి సమస్య అధికంగా ఉందని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే పైప్‌లైన్ మరమ్మతులు జరుగుతుండడంతో కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి చికిత్స అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందు బాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిక్కాల దత్తు , సాయి, రాము, రేఖ, ముకుంద్, గంగుబాయి ఉన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

ఎదులాపురం, మే 27 : వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 26 జనవరి 2025 డిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను అందచేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన వారు సామాజిక కార్యక్రమాలు, పబ్లిక్‌అఫైర్స్, సైన్స్, టెక్నాలజీ, ట్రెండ్ అండ్ ఇండస్ట్రీ, లిటరేచర్, విద్యా, క్రీడల, సివిల్ సర్వీసులు తదితర అంశాలలో సాధించిన లక్ష్యాలను చేసిన కృషిని 800 పదాలు మించకుండా 3జూన్ 2024 వరకు వెబ్‌సైట్ https://padmawards.gov.in వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. 6జూన్‌లోపు తదుపరి పరిశీలన కోసం డైరెక్టర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ హైదరాబాద్ కార్యాలయానికి పంపిచడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9440843848 ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

భైంసాటౌన్, మే, 27 : మండలంలోని ఇలేగాంకు చెందిన నీలం సాయినాథ్ (26) విద్యుత్ షాక్‌తో సోమవారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం వృత్తిరీత్యా బార్బర్ పని చేసుకొనే సాయినాథ్ విద్యుత్‌శాఖలో సహాయ కుడిగా పని చేస్తాడు. సోమవారం ఉదయం ఇలేగాం నుంచి సిరాల వెళ్లేమార్గంలో విద్యుత్ లైన్‌లో ఇబ్బందులు రాగా ఎల్‌సీ తీసుకొని విద్యుత్ స్తంభం ఎక్కాడు. స్తంభం ఎక్కిన కొద్ది సేపటి తర్వాత విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. భైంసా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. విద్యుత్ షాక్‌కు గల కారణాలు పోలీసులు తెలుసుకోగా దేగాం గ్రామానికి వెళ్లే విద్యుత్ తీగకు రివర్స్ విద్యుత్ సరఫరా అవడంతో షాక్ తలిగినట్లు తెలిసింది. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి సోదరుడు నీలం నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

విత్తనాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

- వ్యవసాయ అధికారి వివేక్
- పలు దుకాణాల్లో తనిఖీలు
- రైతులకు అవగాహన సదస్సు

జైనథ్ : రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి వివేక్

జైనథ్, మే 27 : రైతులు విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే పంట దిగుబడులు పెరుగుతయని వ్యవసాయ అధికారి వివేక్ అన్నారు. సోమవారం మండలంలోని పెండల్‌వాడ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. బయట వ్యక్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత రసీదు తప్పని సరిగా పొందాలని ఆ రసీదుపై రైతు పేరు, గ్రామం, విత్తనం పేరు, లాట్ నెంబర్ కొనుగోలు చేసిన ప్యాకెట్‌ల సంఖ్యలు, రైతు, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో తౌసిఫ్, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

ఎదులాపురం, మే 27 : రైతులకు నాణ్యమైన పత్తి, సోయాబిన్ విత్తనాలను ప్రభుత్వం సర్టిపాయిడ్ చేసిన విత్తనాలను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్నన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వివిధ పత్తి విత్తన డీలార్లకు , రైతులకు అవగాహన కల్పించారు. వారి వెంట ఏఐకేఎంఎస్ చిలుక దేవిదాస్, ఏఐకేఎస్ జగన్, ఏఐపీకేఎస్ సురేష్, తదితరులు ఉన్నారు.

ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, మే 27 : మండలంలోని మసల్‌పాడ్, హోల్వాడి గ్రామంలో ఏఈవో మహేష్ సాగుకు సన్నద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోళ్ల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కల్తీ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

దుకాణాల తనిఖీ

ముథోల్, మే, 27 : మండలకేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఏవో భాస్కర్ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు తప్పనిసరిగా రసీదులను అందజేయాలన్నారు.

ఎదులాపురం : విత్తన షాపులను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న నాయకులు

ముథోల్‌లో తనిఖీ చేస్తున్న ఏవో

పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎదులాపురం,మే 27 : మొట్టమొదటి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు . సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ప్రధాని నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నాగరాజ్, మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, నలిమేలా నవీన్‌రెడ్డి రంజిత్ రెడ్డి , సావిన్ రెడ్డి , రవి, తదితరులు ఉన్నారు.

ప్రగతి ట్రాక్టర్‌తో ఎంతో మేలు

ట్యాంకర్ ద్వారా తొట్టెలో నీళ్లు నింపుతున్న కరంజి పంచాయతీ సిబ్బంది

తాంసి(భీంపూర్), మే 27 : బీఆర్ఎస్ సర్కారు హయాంలో పల్లె ప్రగతి పనుల కోసం పంచాయతీకి ఒక ట్రాక్టర్ ఇచ్చారు. ఆ ట్రాక్టర్లు గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత సంరక్షణ సహా ఈ వేసవిలో పశువుల దాహార్తి తీర్చే పనికి వస్తున్నాయి. భీంపూర్ మండలంలోని కరంజి(టీ)లో ఈ వేసవిలో వాగు ఎండి పోగా ట్యాంకర్‌తో భగీరథ ట్యాంకు నుంచి నీరు తెచ్చి ఇలా పశువుల తొట్టెలు నింపుతున్నారు. దీంతో పశువుల కడుపారా నీరు తాగుతున్నాయి. పల్లె ప్రగతి ప్రయోజనం గురించి ఇప్పుడు రైతులు, గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి

బోథ్, మే 27 : చింతగూడ గ్రామంలోని గొడం లక్ష్మణ్‌కు చెందిన ఆవు సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ప్రతి రోజూ మాదిరిగానే ఆవు మేతకు వెళ్లింది. బాబేర శివారులో ఈదురు గాలులకు 11కేవీ విద్యుత్ తీగలు కింద పడిపోయాయి. విద్యుత్ తీగలకు తగిలి ఆవు మృతి చెందింది. ఆవు విలువ రూ.20 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. సంబంధిత శాఖాధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

మ్యాకల భీమన్న(ఫైల్)

పెంబి, మే 27 : మేకల కాపరికి వెళ్లి అదృశ్యమైన వ్యక్తి మృతదేహం సోమవారం లభించిందని ఎస్ఐ శంకర్ తెలిపారు. వివరాల ప్రకారం... శనివారం ఇటిక్యాల గ్రామానికి చెందిన మ్యాల భీమన్న (42) మేకల కాపరికి వెళ్లి అదృశ్యమయ్యాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం కుటుంబ సభ్యులు అటవీ ప్రాంతంలో గాలించగా మృతదేహం లభించింది. ఎస్ఐ ఘటన స్థాలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించాడు. ఎండ దెబ్బ తగిలి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

బీడీ కార్మికుల హర్షం

నిర్మల్ టౌన్, మే 27 : 7బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన కార్మికులు బీడీ ప్యాకర్స్‌కు వేతనాలు పెరగడంతో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని, సోపినగర్‌లో బీడీ ఫ్యాక్టరీ ఎదుట టపాకాయలు పేలుస్తూ, సంబరాలు జరుపుకున్నా రు. పెరిగిన వేతనాలు మే నెల నుంచి అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజన్న, జిల్లా కార్యదర్శి కిషన్, ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కే లక్ష్మి గంగామణి ,రాజేందర్, ఎల్లయ్య, రవి, వెంకటి, లక్ష్మణ్ కే రాజు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ వర్ధంతి

ఉట్నూర్ : నివాళులర్పిస్తున్న బహుజనులు

ఇంద్రవెల్లి, మే 27 : సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయురాలు రమాబాయి అంబేద్కర్ అని మహామయ ఉపాసిక సంఘం మండలాధ్యక్షురాలు సోమోరే మాయబాయి అన్నారు. సోమవారం మండలంలోని మిలిండ్‌నగర్‌లోని త్రిరత్న బుద్ధ విహార్‌లో రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, మహామయ ఉపాసిక సంఘం సభ్యులు ప్రభావతి, మాయావతి, ఉషబాయి, లతబాయి, దళిత సంఘాల నాయకులు మస్కే రాజ్‌వర్ధన్, గౌతం, లక్ష్మణ్, కమ్రుబా, దీపక్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

సోనాలలో..

బోథ్, మే 27 : సోనాలలో మండలి అధ్యక్షురాలు పాటిల్ తిరుమల మాట్లాడుతూ దేశానికి రమాబాయి సేవలను మరవలేనివన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎదుగలలో ఆమె చేసిన కృషి ఫలితమే ఇప్పుడు మనం దరం ఈ పరిస్థితుల్లో ఉన్నామన్నారు. కార్యక్రమంలో మండలి సభ్యులు పాటిల్ మమత జనాభాయి, రక్మ భగత్ కిరణ్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండలాధ్యక్షులు అమృత రావ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి మునేశ్వర్ సోమన్న, బూర్తుల స్వామి పాల్గొన్నారు.

ఎదులపురంలో..

ఎదులాపురం, మే 27 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలస్‌నగర్‌లోగల అశోక్ బుద్ధ వీహార్‌లో మహిళామండల్ ఆధ్వర్యంలో త్యాగల మూర్తీ మాత రమాబాయి 89వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రామ బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్, కేంద్రీయ శిక్షకులు యువ రాజ్‌మోరే, జిల్లా అధ్యక్షుడు విఠల్ బుక్టే, జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్ పొటాడే, రమాబాయి మహిళా మండల్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళతాయి. ప్రధాన కార్యదర్శి దైవ శాల బాయి ఉన్నారు.



ఎదులాపురంలో..

జోరుగా పేకాట

- సరదాగా మొదలై.. ఆ తర్వాత బానిసై జేబులు గుల్ల
- రహస్య ప్రదేశాలు, లాడ్జిల్లో తిష్ట

నిర్మల్ అర్బన్, మే 27: నిర్మల్ జిల్లాలో పేకాట జోరుగా సాగుతోంది. సరదాగా మొదలై అ తర్వాత జేబులను గుల్ల చేసుకుంటున్నారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ ప్రాంతాల్లో విచ్చలవిడిగా పెరిగిన ఈ సంస్కృతి, ఇప్పుడు మండల కేంద్రాలు, గ్రామాల్లోకి సైతం వ్యాప్తించింది. యువత కూడా బానిసలు అవడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. పట్టుబడితే సాధారణ కేసుల కారణంగా పేకాటకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. దీంతో ప్రతి ఏటా కేసుల సంఖ్య పెరిగిపోతుండగా..జీవితాలు రోడ్డున పడుతున్నాయి.

శివారు ప్రాంతాలు..లాడ్జీల్లోనే మకాం..

పేకాట రాయుళ్లు తమ ఆటకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు, కుటుంబ సభ్యులకు అనుమానం రాని ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. నిర్మల్, భైంసాలోని పలు లాడ్జీలు, కాలనీల్లోని శివారు ప్రాంతాల్లోని పురాతన ఇండ్లను అద్దెకు తీసుకుంటూ ఎవరికి అనుమానం రాకుండా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పేకాట ఆడుతున్నారు. కొంత మంది ఎలాంటి పనులు చేయకుండా పేకాటను ఆడిపిస్తూ వృత్తిగా మలుచుకున్నారు.

నిర్మల్ జిల్లాలో మూడు సంవత్సరాల నుంచి నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే ఏటా కేసుల సంఖ్య, పట్టుబడిన వ్యక్తులు, నగదు పెరుగుతోంది. 2021 సంవత్సరంలో పోల్చితే 2022లో కేసుల సంఖ్య తగ్గినప్పటికి పట్టుబడిన వ్యక్తుల సంఖ్య సైతం తగ్గగా స్వాధీనం చేసుకున్న నగదు దాదాపు రూ 8లక్షలు పెరిగింది, స్వాధీనం చేసుకున్న నగదు సంఖ్య సైతం పెరిగింది. 2022తోనే పోల్చితే 2023లో కేసుల సంఖ్య, పట్టుబడిన వ్యక్తుల సంఖ్య పెరుగగా పట్టుబడిన నగదు తగ్గిందని అధికారులు వెల్లడించారు. మొత్తం మూడు సంవత్సరాల్లో 234 కేసుల్లో 1328 మంది పట్టుబడగా..వీరి వద్ద నుంచి రూ.46,43,995 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిఘాను పటిష్టం చేశాం..

నిర్మల్ జిల్లాలో పేకాటపై నిఘాను పటిష్టం చేస్తున్నాం.జిల్లాలోని పేకాట స్థావరాలపై, లాడ్జీలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఎక్కడ ఎలాంటి ఘటన జరిగిన ఎవ్వరిని వదిలిపెట్టకుండా కేసులను నమోదు చేస్తున్నాం. పేకాట ఆడినా, ఆడించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు. పేకాట ఆడినట్లయితే వెంటనే డయల్ 100 నంబర్‌కు గాని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐలకు సమాచారం అందించాలి. సమాచారం అందించిన వారి ప్లేర్లను గోప్యంగా ఉంచుతాము.

- ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, నిర్మల్

జిల్లాలో ఏటా పెరుగుతున్న కేసులు

సంవత్సరం	నమోదైన కేసులు	పట్టుబడిన వ్యక్తులు	స్వాధీనం చేసుకున్న నగదు
2021	73	401	11,48,400
2022	63	322	19,47,080
2023	98	605	15,48,515
మొత్తం	234	1328	46,43,995

కలెక్టర్‌ను కలిసిన జక్కుల వెంకటేశ్

కలెక్టర్‌కు ఫీడర్ అందజేస్తున్న వెంకటేశ్

బోథ్, మే 27 : బోథ్‌కు చెందిన పక్షి ప్రేమికుడు వెంకటేశ్ సోమవారం ఆదిలాబాద్‌లో కలెక్టర్ రాజర్షి షాను మ ర్యాద పూర్వకంగా కలిసి బర్డ్ ఫీడర్‌ను అందజేశారు. వెంకటేశ్ పక్షులను కాపాడేందుకు చేస్తున్న కృషిని అభినందించారు.

సాధనతో క్రీడల్లో రాణింపు

ఎదులాపురం, మే 27 : క్రీడల్లో రాణించాలంటే నిరంతర సాధన, ఎంతో అవసరమని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గత నెల రోజుల పాటు హైదరాబాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడారు. నెల రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు క్రీడ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, అతపు ల్లాఖాన్, రజీయుద్దీన్, విజయ్ కుమార్, శిబిరం సహాయకుడు గౌతం, జాకీర్ తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్‌ను పరామర్శించిన నాయకులు

నిర్మల్ అర్బన్, మే 27 : పట్టణంలోని దేవిబాయ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కౌన్సిలర్ నేరేళ్ళ వేణును సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్కాకుల నరహరి, తులసీ నర్సాగౌడ్, నాయకులు శ్రీనివాస్, అరవింద్, గణేష్ తదితరులున్నారు.

లోకారి(బీ)కోర్లినేషన్

నార్నూర్, మే 27 : గాదిగూడ మండలం లోకారి(బీ)గ్రామ పంచాయతీ పరిధిలోని తాగునీటి బావులు, వాటర్ ట్యాంక్‌లను సోమవారం పంచాయతీ కార్మికులు శుభ్రపర్చి, కోర్లినేషన్ చేశారు. ముందస్తు జాగ్రత్తగా తాగునీటి బావులు, వాటర్ ట్యాంక్‌లను శుభ్ర పర్చి, కోర్లినేషన్ చేశామని పంచాయతీ కార్యదర్శి దుర్గం రాహుల్ తెలిపారు.

రంగపేట్ ఆలయానికి భూ విరాళం

భూమి విరాళం ఇచ్చిన వ్యక్తిని సన్మానం చేస్తున్నగ్రామస్తులు

ఖానాపూర్ రూరల్, మే 27 : మండలంలో రంగపేట్ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన మోటపలుకుల పొశెట్టి భూమిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయా అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు పొశెట్టిని శాలువతో సన్మానించారు.

3 నుంచి పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు

నస్పూర్, మే 27 : జిల్లాలో జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన మందులు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు సంబంధిత అధికారులను సమన్వయం చేశామని తెలిపారు.

పీవీటీజీ గురుకులంలో ప్రవేశాలు

ఆసిఫాబాద్ టౌన్, మే 27 : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీవీటీజీ గిరిజన గురుకుల పాఠశాల ఆసిఫాబాద్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో పారు. ఈ నెల 30వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. 3వ తరగతిలో 80.., 4వ తరగతిలో 40.., 5వ తరగతిలో 41.., 9వ తరగతిలో 7 సీట్లు (మొత్తం 168) భర్తీ చేయనున్నట్లు వివరించారు. పీవీటీజీ తెగలైన కొలాం, తోటి, మన్నే(కొలవార్) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

తాండూర్, మే 27 : తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పీ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో అభివృద్ధి పనులు, సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంఈవోను సస్పెండ్ చేయాలి

నస్పూర్, మే 27 : బెల్లంపల్లి ఎంఈవోను సస్పెండ్ చేయాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో ఏవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. బెల్లంపల్లి పట్టణం, మండలంలో విద్యాశాఖ అనుమతులు లేకుండా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఏర్పాటవుతున్నా ఎంఈవో పట్టించుకోవడం లేదన్నారు. డీఈవోకు ఫిర్యాదు చేశామని, ఆయన చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్నారు.